ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

ప్రాంతీయ వార్తలు

తేదీ. 07.02.2026 సమయం. 13.10 గంటలు

ముఖ్యాంశాలు

1. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈరోజు వికారాబాద్ జిల్లా, పరిగిలో పర్యటిస్తారు.

2. రాష్ట్ర ప్రభుత్వం ఒక మతానికి 14 శాతం రిజర్వేషన్లు కల్పించాలనుకోవడం అసలైన బీసీ లకు అన్యాయం చేయడమేనని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి అన్నారు.

3. ప్రజలకు అందుబాటులో ఉంటూ సమస్యలను పరిష్కరించే వారిని ఎన్నుకోవాలని రవాణ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ పిలుపునిచ్చారు.

4. భారత్, శ్రీలంక సంయుక్తంగా నిర్వహిస్తున్న ఐసీసీ పురుషుల టీ20 ప్రపంచకప్ 2026 ఈరోజు ప్రారంభమవుతోంది.

**రేవంత్ రెడ్డి**

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈరోజు వికారాబాద్ జిల్లా పరిగిలో పర్యటిస్తారు . పరిగి మండలంలోని నారాయణపూర్ లో 'ప్రజాపాలన-ప్రగతి బాట 'కార్యక్రమంలో పాల్గొంటారు . మహిళా స్వయం సహాయక సంఘాలకు ఇందిరా మహిళా శక్తి చెక్కులను అందచేస్తారు.

డెస్క్

**కిషన్ రెడ్డి**

రాష్ట్ర ప్రభుత్వం ఒక మతానికి 14 శాతం రిజర్వేషన్లు కల్పించాలనుకోవడం అసలైన బీసీలకు అన్యాయం చేయడమేనని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి అన్నారు . ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో కాంగ్రెస్ ప్రభుత్వం ఆ మతానికి నాలుగు శాతం కల్పించిన రిజర్వేషన్లను హైకోర్టు కొట్టివేయగా, సుప్రీంకోర్టు నుంచి స్టే తెచ్చి అమలు చేస్తోందని, ఇప్పుడు అదనంగా పది శాతం రిజర్వేషన్లు ఇవ్వాలనుకోవడం బీసీల ప్రయోజనాలను దెబ్బతీయడమేనని ఆయన ఒక ప్రకటనలో పేర్కొన్నారు . రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల సర్వే నిర్వహించి రాష్ట్రంలో వెనుకబడిన తరగతులు జనాభాను తగ్గించి చూపేందుకు ప్రయత్నించిందని ఆరోపించారు.

డెస్క్

**ప్రహ్లాద్ జోషి**

రాష్ట్రంలోని కాకతీయ మెగా టెక్స్ టైల్ పార్కు , కొండా లక్ష్మణ్ బాపూజీ ఇండియన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ హ్యాండ్ లూమ్స్ .... ఈయూతో కుదుర్చుకున్న ఒప్పందం కారణంగా టెక్స్ టైల్ ఎగుమతులు భారీగా పెరుగుతాయని కేంద్ర మంత్రి ప్రహ్లాద్ జోషి అన్నారు . వికసిత భారత్-2047 సాధన లక్ష్యంతో 2026-27 వార్షిక బడ్జెట్ కేటాయింపుల్లో అన్ని రాష్ట్రాలకు కేటాయింపులు జరిగాయని ఆయన నిన్న హైదరాబాద్ లో విలేకరులకు చెప్పారు . కానీ, కేంద్రం...తెలంగాణ రాష్ట్రానికి ఏమి ఇచ్చిందంటూ కొందరు ప్రశ్నిస్తున్నారని , ఎన్డీఏ ప్రభుత్వం రాష్ట్రానికి 12 లక్షల కోట్ల రూపాయలు అందచేసిందని , 5 వేల కిలో మీటర్ల మేర జాతీయ రహదారులను తీసుకొచ్చిందని వివరించారు.

డెస్క్

**జలాల వినియోగం**

రెండు తెలుగు రాష్ట్రాలు శ్రీశైలం , నాగార్జునసాగర్ జిలాలను అవసరాల మేరకు పొదుపుగా వాడుకోవాలని కృష్ణా నదీ యాజమాన్యం బోర్డు సూచించింది. వేసవిలో సాగునీటి అవసరాల దృష్ట్యా ఈ పొదుపు చర్యలు పాటించాలని , ఏమైనా అత్యవసారాలు ఉంటే త్రిసభ్య సంఘం

ఆమోదం పొందాలని పేర్కొంది. కాగా , రెండు జలాశయాల్లోని నీటిని కోటా కింద 2.25 టీఎంసీలకు మించి ఆంధ్రప్రదేశ్ వాడుకోకుండా కట్టడి చేయాలని తెలంగాణ ప్రభుత్వం రాసిన లేఖపై బోర్డు ఆ రాష్ట్రం వివరణ కోరింది.

డెస్క్

ఈవీ హబ్

రాష్ట్రంలో వెయ్యికి పైగా ఈవీ ఛార్జింగ్ స్టేషన్ల ఏర్పాటుకు ప్రతిపాదనలు సిద్ధం చేశామని, అందుకు 400 కోట్ల రూపాయలు అవసరమవుతాయని రాష్ట్ర ఇంధన శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి నవీన్ మిట్టల్ తెలిపారు. రైతులకు 16 వేలకు పైగా సోలార్ పంపు సెట్లను అందజేస్తామని చెప్పారు. హైదరాబాద్ మాదాపూర్ లో రెండు రోజుల గ్లోబల్ సోలార్ ఎక్స్ పోను ఆయన నిన్న ప్రారంభించారు.

డెస్క్

**B. KGM**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా , చర్ల మండలంలో వద్దిపేట , పూసుగుప్ప గ్రామాల మధ్య నాలుగున్నర కోట్ల రూపాయలతో నిర్మిస్తున్న వంతెన పనులను జిల్లా ఎస్పీ రోహిత్ రాజు పరిశీలించారు. పనులను వెంటనే పూర్తి చేయాలని అధికారుల ను ఆదేశించారు . ఈ కార్యక్రమంలో భద్రాచలం ఏఎస్పీ విక్రాంత్ కుమార్ సింగ్ , ఇతర పోలీసు అధికారులు పాల్గొన్నారు.

PTC- B. KGM

**విత్తన పండగ HYD**

బహుళజాతి విత్తన సంస్థలు విత్తన వ్యాపారంలో మంచి లాభాలు ఆర్జిస్తూ ప్రభుత్వాలను శాసిస్తున్నాయని విత్తన కమిషన్ ఛైర్మన్ కోదండరెడ్డి అన్నారు. విత్తన అధికారం కార్పోరేట్ల నుంచి రైతుల చేతుల్లోకి రావాలని ఆయన అన్నారు. రంగారె డ్డి జిల్లా కడ్తాల్‌లోని అన్మాస్‌పల్లిలో ఈరోజు విత్తన పండగ ద్వితీయ వార్షిక ఉత్సవంలో ఆయన మాట్లాడారు.

ముఖ్య అతిథిగా హాజరైన ప్రొఫెసర్ కోదండరామ్ మాట్లాడుతూ... వ్యవసాయ సార్వభౌమత్వం సిద్ధించాలంటే రైతులు స్వయంశక్తితో విత్తనాలను భద్రపరుచుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమానికి 14 రాష్ట్రాల నుంచి నిపుణులు హాజరయ్యారు. 74 స్టాల్స్ ఏర్పాటు చేశారు.

పిటిసి, హైదరాబాద్

**పొన్నం-హుస్నాబాద్**

ప్రజలకు అందుబాటులో ఉంటూ వారి సమస్యలకు సత్వరం స్పందించే వారినే పురపాలక సంఘాల ఎన్నికల్లో గెలిపించుకోవాలని రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ పిలుపునిచ్చారు. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులకు మద్దతుగా ఆయన ఈరోజు ప్రచారంలో పాల్గొంటూ , ఒకప్పుడు హుస్నాబాద్ నుంచి రవాణా సదుపాయం పరిమితంగా ఉండేదని , నేడు ఇక్కడి నుంచి అన్ని ప్రాంతాలకు బస్సు సదుపాయం కలిగిందని చెప్పారు . నియోజవర్గం పరిధిలోని కాలువలను పునరుద్ధరిస్తున్నామని , ఎల్లమ్మ చెరువు సుందరీకరణను చేపట్టామని చెప్పారు.

పీటీసీ...సిద్ధిపేట

**సీతక్క**

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇటీవల రాష్ట్రంలోని ప్రతి మునిసిపాలిటికి 15 కోట్ల రూపాయల వంతున మంజూరు చేశారని పంచాయతీ రాజ్ శాఖ మంత్రి అనసూయ సీతక్క తెలిపారు . యాదగిరిగుట్ట పురపాలక సంఘం అభివృద్ధికి మరిన్ని నిధులు కేటాయిస్తామని మంత్రి అనసూయ నిన్న ఎన్నికల ప్రచార సభలో చెప్పారు . పురపాలక ఎన్నికలలో విజయమే లక్ష్యంగా పని చేయాలని పార్టీ కార్యకర్తలకు సూచించారు . ప్రభుత్వ విప్ , ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య, తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

పీటీసీ, భువనగిరి

**హరీష్ రావు**

సింగరేణికి సంబంధించిన కోట్లాది రూపాయల సొమ్మును అక్రమంగా కట్టబెట్టడానికి టెండర్లలో మార్పులు చేశారని బీఆర్ఎస్ నేత, మాజీ మంత్రి హరీష్ రావు ఆరోపించారు. మునుపెన్నడు లేదని విధంగా సైట్ విజిట్ సర్టిఫికేట్ నిబంధన తీసుకొచ్చి అనుయాయులకు టెండర్లు కట్టబెడుతున్నారని అన్నారు. మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో భాగంగా నిన్న రాత్రి మంచిర్యాల జిల్లాలోని నస్పూర్ , క్యాతన పల్లి , బెల్లంపల్లిలో పర్యటించారు. ఈ సందర్భంగా హరీష్ రావు మాట్లాడుతూ...

బైట్ ... హరీష్ రావు

పిటిసి, మంచిర్యాల

**మహారాష్ట్ర సీఎం పర్యటన**

పురపాలక సంఘం ఎన్నికల ప్రచారంలో భాగంగా మహారాష్ట్ర ముఖ్యమంత్రి ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడ్నవీస్ ఈ మధ్యాహ్నం ఆసిఫాబాద్ జిల్లాలోని కాగజ్ నగర్ లో పర్యటిస్తారు. స్థానిక ఎస్పీఎం మైదానంలో ఏర్పాటు చేసిన బహిరంగ సభకు హాజవవుతారు. ఈ సందర్భంగా గట్టి పోలీసుల బందోబస్తుదు ఏర్పాటు చేసినట్టు సిర్పూర్ బిజెపి ఎమ్మెల్యే పాల్వాయి హరీష్ బాబు తెలిపారు. కాగా, బీజేపీ ఎంపీ నగేష్ నిన్న, ఈ ఉదయం ప్రచారంలో పాల్గొన్నారు.

పీటీసీ....ఆసిఫాబాద్

**కార్పొరేషన్ ఎన్నికల కోసం ప్రత్యేక ఏర్పాట్లు**

కరీంనగర్ నగర పాలక సంస్థ పరిధిలో 66 డివిజన్ ల కు 398 మంది అభ్యర్థులు పోటీలో ఉన్నారు. పోలింగ్ ప్రశాంతంగా కొనసాగేందుకు అన్ని ఏర్పాట్లు చేస్తున్నట్లు కరీంనగర్ నగర పాలక సంస్థ కమిషనర్ ప్రఫుల్ దేశాయ్ తెలిపారు. ఆయన ఆకాశవాణితో మాట్లాడుతూ...

బైట్ ... ప్రఫుల్ దేశాయ్

పిటిసి, కరీంనగర్

**<u>పోస్టల్ బ్యాలట్</u>**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో మున్సిపల్ ఎన్నికల పోలింగ్ విధుల్లో పాల్గొనే వారికి పోస్టల్ బ్యాలెట్ సదుపాయం కల్పిస్తున్నట్లు జిల్లా ఎన్నికల అధికారి , కలెక్టర్ జితేష్ వి. పాటిల్ తెలిపారు. ఈ మేరకు అశ్వారావుపేట , ఇల్లందు, కొత్తగూడెం పురపాలక సంఘాల్లో పోస్టల్ బ్యాలెట్ కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు ఆయన తెలిపారు. ఈరోజు , రేపు పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటు హక్కును వినియోగించుకోవచ్చని తెలియజేశారు.

పీటీసీ...భద్రాద్రి కొత్తగూడెం.

**<u>శ్రీశైలం విద్యుత్</u>**

శ్రీశైలం ఎడమ గట్టు భూగర్భ జల విద్యుత్ కేంద్రం ఈ ఏడాది 2544.22 మిలియన్ యూనిట్ల విద్యుదుత్పత్తితో రికార్డు సృష్టించింది . విద్యుత్ కేంద్రం 24 ఏళ్ల చరిత్రలో కేవలం 5 యూనిట్లతో స్థాయిలో విద్యుత్ ఉత్పత్తి సాధించగలిగామని రాష్ట్ర జన్ కో సీఈ కేవీవీ సత్యనారాయణ తెలిపారు . గతంలో ఆరు యూనిట్లతో సాధించిన ఉత్పత్తి కంటే ఇది ఎక్కువని చెప్పారు.

డెస్క్

**MORN ICC T20 WC**:

భారత్, శ్రీలంక సంయుక్తంగా నిర్వహిస్తున్న ఐసీసీ పురుషుల టీ20 ప్రపంచకప్ 2026 ఈరోజు ప్రారంభమవుతోంది. ఈ టోర్నమెంట్ మార్చి 8 వరకు కొనసాగుతుంది. రెండు దేశాల్లోని వివిధ వేదికల్లో మొత్తం 55 మ్యాచ్‌లలో 20 అంతర్జాతీయ జట్లు పోటీపడనున్నాయి. ఈ రోజు మూడు మ్యాచ్‌లు జరగనున్నాయి.

NSD